

# ఏది నిజం?

★

రచన : శ్రీ కె. బలరాంప్రసాద్

ఓ మనిషీ!

నీ కులమేది?

నీ మతమేది?

అని ప్రశ్నిస్తే - "ఇది" అని సమాధానం చెప్పలేవు? ఎందుకు సృష్టించావ్ వీట్ని? అది మాత్రం నీ "అజ్ఞానపు జిజ్ఞాస" అంటున్నాను నీ కల సంస్కారానికి నిదర్శనాలని కూడా అంటాను.

పరస్పరం మానవ సహకారం కోసం...నీ సమాజాన్ని సృష్టించావు! చాలా థ్యాంక్స్! అయితే-నీవు తెల్పడం ఎందుకో, నువ్వు గుర్తు చేసుకో...నీ స్థితి - దుస్థితి - ఒక్కసారి అవగతం కాక తప్పదు!

చరిత్రను తిరగవేశావు, వేస్తావు! అసలు చరిత్రనుకూడా సృష్టించింది నువ్వే! జన్మకు ఒక అర్థం - పరమార్థం - వుండాలన్నదీ నువ్వే కాదా? తినటానికి కేవలం మనిషి బ్రతకడం లేదు...బ్రతకటానికి తింటున్నాడన్నదీ నువ్వే! నువ్వే!

మరి-నేడు, కుల మతాల కార్పణ్యాల మధ్య జీవచ్ఛవాల్లా-నీ సమాజంలో, ఎందరు తిరుగాడుతూ వున్నారో...సింహావలోకనం చేసి చూశావా? ఎవరిది అగ్రకులం? ఎవరిది వెనుకబడిన కులం? ఎవరిది తక్కువ కులం!! ఆలోచించు!

సమానత్వం రావాలి! కావాలి!! నవ సమాజ స్థాపన జరగాలి! నవోదయవేళ నవ్య కాంతులీనుతూ - శుభోదయం వుదయించాలంటావు. అవన్నీ మాటల్లోనే...ఆచరణ ఏది? ఎక్కడుంది?

ప్రస్తుత వ్యవస్థ నీకు తెలియనిది కాదు! నిరుద్యోగుల నిరస ప్రాణాల సంగతి-విదితమే నీకు! అగ్రకులాల్లో పుట్టి - కటిక దారిద్ర్యాన్ని అనుభవిస్తున్న వారెందరో తెలియదా నీకు? తక్కువ మధ్య తరగతి వర్గంలో జన్మించి- ఆగర్భ శ్రీమంతులుగా వెలుగుతున్నవారూ- తెలియదా నీకు?

సమాజంలో - బీదలు, ధనికులు, మధ్య తరగతి వారుగా విభజించింది ఎవరు? నువ్వు! చదివే చదువులకు - చేసే ఉద్యోగాలకూ సంబంధం లేక, చింకి చాప ధరించినా రాక - ఒక వేళ వచ్చినా - రాబందుల్లా తన్నుకుపోయే-అవకాశవాదుల కోరల్లో నలిగి పోవడం కూడా చూస్తూనే వున్నాం!

అందరం సమానమే అంటావు. ఎక్కడుంది నీ సమానత్వం? దేశం రత్నగర్భ-తనయులు మాత్రం అగర్భ దరిద్రులు! కులం-మతాల పేరిట సమానత్వాన్ని సమూలంగా త్రుంచుతున్న వ్యవస్థలు!

అసలు మానవా? ఎవరిపై వారికి ఒక నమ్మకం అన్నది వుంచలేవా? స్వార్థం అందరి పంచనా చేరి, వ్యక్తిత్వాన్నీ ఆత్మగౌరవాన్నీ నాశనం చేసేస్తోంది! నైతికంగా, భౌతికంగా మానవుడు పతనమైపోయాడు!

వ్యక్తి పూజలు కోసం-క్రొత్తక్రొత్త పనికి రాని వ్యవస్థల్ని సృష్టించి-మసిపూసి మారేడు కాయనం చేసేస్తూ వున్నావు, నిజమా? బీదతనం-గొప్పదనం ... ఎవరిచ్చారయ్యా నీకు? అన్నీ నీకు నీ స్వార్థంకోసం సృష్టించినవే!

ఉద్ధరించాం! ఉద్ధరిస్తోన్నాం అంటూ గొంతులు చించేసుకుంటున్నారు, మన ప్రజానాయకులు. ఎక్కడ? ఎప్పుడు? ఎవర్ని? తమని తాము వుద్ధరించుకుంటున్నారు, దేశాన్ని ఏముద్ధరిస్తున్నారు?

కులమతాల్ని సృష్టించి ప్రేమాభిమానాన్ని నాశనం చేయడమేనా వుద్ధరింపు? బీద, ధనిక తారతమ్యంలో-చూడడం వుద్ధరింపా? నీతి, న్యాయంతో పనిలేదా? నిరుద్యోగి జనాలకు ఆశచూపి వార్ని తప్పుత్రోవన నడిపించడమేనా నీ దేశభక్తి? సమాజం కుళ్ళు-వ్యవస్థలు కుళ్ళు నిజానిజాలు విచారించు, న్యాయం చేకూర్చు మానవా!

దేశాన్ని, దేశపేర్మల్ని...అధోగతికి ఈడ్చి-నీ అజ్ఞానాన్నీ అవివేకాన్నీ రూఢి చేసుకున్నావు ఓ మనిషీ! ఇదేనా నీ జన్మకు అర్థం? ఇదేనా నీ జీవిత పరమార్థం?

ఆంధ్రప్రదేశంలో అన్ని షాపులలోను దొరుగుచున్నది

గోపాల్ పళ్ళపొడి

